
మహాశక్తి ఆలయంలో..


దుర్గాభవానీ ఆలయంలో..


మొగ్దుంపూర్‌లో చండీహోమం

అమ్మను తలచి.. భక్తితో కొలిచి


మార్కండేయనగర్‌లో..

కరీంనగర్‌కల్చరల్/కరీంనగర్‌టౌన్/విద్యానగర్/కరీంనగర్‌రూరల్: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయాలు, పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన మండపాల్లో శనివారం ప్రత్యేక పూజలు, అలంకారాలు, అర్చనలు, అభిషేకాలు, హోమాలు, అన్న దానాలు నిర్వహించారు. చైతన్యపురి మహాశక్తి ఆలయంలో కాళరాత్రి రూపంలో అమ్మ వారికి లలితాదేవి పూజ చేసి గాజులతో విశేష అలంకరణ చేశారు. ఎంపీ బండి సం జయ్‌కుమార్, దీక్షాపరులు పాల్గొన్నారు. ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానంను మేయర్ సునీల్‌రావు ప్రారంభించారు.సంతోష్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫల పంచామృతాలతో అభిషేకం చేశారు. పాతబజార్ గౌరీశంకర, వావిలాలపల్లి శ్రీహనుమ సత్ సహిత కనకదుర్గ, కమాన్ రోడ్డు రామేశ్వర, బొమ్మకల్ రోడ్డు అంబాభవానీ ఆలయాల్లో పూజలు నిర్వహించారు. నగరంలోని పలు దుర్గామాత మండపాలను కాంగ్రెస్ నాయకుడు కొత్త జయపాల్‌రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కరీంనగర్ మండలం మొగ్ధుంపూర్‌లో నిర్వహించిన చండీహోమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్–లక్ష్మి దంపతులతో పాటు భవానీ దీక్షాపరులు పాల్గొన్నారు. నగునూర్‌లోని దుర్గాభవానీ ఆలయంలో అమ్మవారు అన్న పూర్ణ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.


సంతోష్‌నగర్‌లో అభిషేకం


దుర్శేడ్‌లో పల్లకి సేవ


అన్నదానం చేస్తున్న మేయర్ సునీల్‌రావు


పూజలు నిర్వహిస్తున్న జయపాల్‌రెడ్డి

లలిత సహస్ర నామ పారాయణం



కరీంనగర్‌కల్చరల్: కరీంనగర్‌లోని పద్మానగర్‌లో గల తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మాణ ప్రతిపాదిత స్థల ప్రాంగణంలో శనివారం టీటీడీ తమిళనాడు సభ్యురాలు, కంచి కామాక్షి ఆలయ సభ్యురాలు మయూరి ఆధ్వర్యంలో లలితా సహస్ర నామ పారాయణం వైభవంగా జరిగింది. టీటీడీ స్థల శుద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ పారాయణం ఏర్పాటు చేశారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యురాలు పద్మజారెడ్డి శిష్య బృందంచే మహిషాసుర సం హారం కూచిపూడి శాస్త్రీయ ఆకట్టుకుంది. కార్యక్రమంలో నిర్వాహకురాలు మయూరి, వ్యాఖ్యాత నంది శ్రీనివాస్, మార్కెట్ రోడ్డు వేంకటేశ్వరస్వామి ఆలయ ట్రస్టీ సభ్యుడు చకిలం గంగాధర్, కమిటీ సభ్యుడు గంప రమేశ్ గోగుల ప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.

ప్రయాణికుల రద్దీ పర్యవేక్షణ



విద్యానగర్(కరీంనగర్): బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో కరీంనగర్ బస్‌స్టేషన్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల రద్దీని శనివారం ఆర్టీసీ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.వినోద్‌కుమార్ పర్యవేక్షించారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా రద్దీని బట్టి అదనపు బస్సులు నడపాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట బస్‌స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పి.రజని, కరీంనగర్ జోన్ డిప్యూటీ పర్సనల్ ఆఫీసర్ విలాస్‌రెడ్డితో పాటు అధికారులు యుగంధర్‌రెడ్డి, సత్యనారాయణ, సత్తయ్య, సత్యం, గోపాల్‌రెడ్డి ఉన్నారు.

క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో చేరిక


పార్టీ కండువా కప్పుతున్న మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్‌కల్చరల్: నగరంలోని పలు డివిజన్లకు చెందిన 20 మంది మైనార్టీ నాయకులు శనివారం బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు నందెల్లి మహిపాల్ ఆధ్వర్యంలో మంత్రి నివాసంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి మంత్రి గంగుల కమలాకర్ బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో అతీఫ్ హుస్సేన్, వాజిద్, అంజాద్ పాషా,,అయాజ్, ఇమ్రాన్, ఫయాజ్, తదితరులున్నారు.

కళాశాల బృందానికి అభినందన


వాకాటి కరుణకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కళాశాల బృందం

కరీంనగర్ సిటీ: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన న్యాక్ ఏ గ్రేడ్ సాధించిన సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ వాకాటి కరుణను కళాశాల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, సిబ్బందిని వాకాటి కరుణ ప్రత్యేకంగా అభినందించారు. న్యాక్ ఏ గ్రేడ్ సాధించేందుకు చేపట్టిన చర్యలతో పాటు కళాశాల విశేషాలను ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు కళాశాల బృందం కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ మాజీ కమిషనర్ నవీన్ మిట్టల్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన సందర్భంలో వారు కూడా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందాన్ని అభినందించారు.

గీత కార్మికుడికి గాయాలు

చొప్పదండి: ఈతచెట్టుపై నుంచి పడి మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన గీత కార్మికుడు మునిగాల రాజమౌళికి గాయాలయ్యాయి. రాజమౌళి కల్లు గీసేందుకు వెళ్లగా చెట్టుపై నుంచి కిందపడటంతో గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఓ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. రాజమౌళి కుటుంబాన్ని ఆదుకోవాలని గీత కార్మికులు కోరుతున్నారు.

బీజేపీ, బీఆర్‌ఎస్‌లకు గుణపాఠం చెప్పాలి



మాట్లాడుతున్న గుడికందుల సత్యం

కరీంనగర్‌కల్చరల్: మతోన్మాద బీజేపీ, అవకాశవాద బీఆర్‌ఎస్‌లు రెండూ ఒకే తాను ముక్కలేనని, రానున్న ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని సీపీఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం అన్నారు. శనివారం కోతిరాంపూర్‌లోని ముకుందలాల్ మిశ్రాభవన్‌లో నిర్వహించిన సీపీఎం నగర కమిటీ సమావేశంలో మాట్లాడారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ మైనార్టీలకు బూచీగా చూపెడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తోందని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ అవకాశవాద రాజకీయాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పర్చకుండానే మొత్తం హామీలను అమలు చేశామని, ఇవ్వని హామీలను కూడా అమలు చేశామని మోసగించేందుకు బీజేపీ, బీఆర్‌ఎస్‌లు కొత్త నాటకాలు ఆడుతున్నాయని తెలిపారు. సీపీఎం నాయకుడు పి.మురళీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నగర కమిటీ సభ్యులు పుల్లెల మల్లయ్య, కొంపెల్లి సాగర్, తిరుపతి, కాంపల్లి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బాధ్యుల నియామకం

కరీంనగర్‌టౌన్: రాబోయే శాసనసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కరీంనగర్, కొత్తపల్లి మండలాలు, నగరంలోని వివిధ జోన్లు, కొత్తపల్లి టౌన్‌లకు ఇన్‌చార్జి, కోఇన్‌చార్జిలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి నియమించారు. ఈమేరకు శనివారం రాత్రి నియామకపు ఉత్తర్వుల ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్ ఈస్ట్ జోన్‌కు ఇన్‌చార్జిగా బాస సత్యనారాయణరావు, కోఇన్‌చార్జిగా ఎండీ ముజీబ్, వెస్ట్ జోన్‌కు గుగ్గిలపు రమేశ్, గుంజేటి శివకుమార్, సెంట్రల్ జోన్‌కు బండ రమణారెడ్డి, జానపట్ల స్వామి, నార్త్ జోన్‌కు దురిశెట్టి సంపత్, జాలోజు చిట్టిబాబు, సౌత్ జోన్‌కు బంగారు రాజేంద్రప్రసాద్, బండారు గాయత్రి, కరీంనగర్‌రూరల్‌కి సాయిని మల్లేశం, తోట సాయికృష్ణ, కొత్తపల్లి టౌన్‌కు దాసరి రమణారెడ్డి, ఎడమ సత్యనారాయణరెడ్డి, కొత్తపల్లి రూరల్‌కు దూబాల శ్రీనివాస్, జాడి బాల్‌రెడ్డిలను నియమించారు. ఆయా ప్రాంతాల్లో నూతన ఇన్‌చార్జిలు, కోఇన్‌చార్జిలుగా నియమితులైన బీజేపీ బాధ్యులందరూ రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తగిన కార్యాచరణతో కొనసాగాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సూచించారు.

ముదిరాజ్ మత్స్యకారుల సంఘం మండల అధ్యక్షుడిగా రమేశ్


రమేశ్

కరీంనగర్‌రూరల్: మన తెలంగాణ ముదిరాజ్ మత్స్యకారుల సంఘం కరీంనగర్ మండల అధ్యక్షుడిగా చెర్లభూత్కూర్‌కు చెందిన రేగుల రమేశ్‌ను నియమించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంద నగేశ్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ మండలంలో ముదిరాజ్‌లను ఏకం చేసి హక్కుల సాధన కోసం కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ముదిరాజ్ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

మద్యం పట్టివేత

కరీంనగర్‌క్రైం: ఎన్నికల సందర్భంగా నిర్వహిస్తున్న తనిఖీల్లో అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న వ్యక్తిని కరీంనగర్ వన్‌టౌన్ పోలీసులు పట్టుకున్నారు. శనివారం సాయంత్రం ఎన్‌టీఆర్ చౌరస్తా వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మల్లంపల్లికి చెందిన జక్కుల చిరంజీవి అక్రమంగా మద్యం, బీర్లు కరీంనగర్ నుంచి తన గ్రామానికి రవాణా చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి రూ.55,350ల విలువ గల మద్యాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

చి'వరి'కి అందని నీరు

- ఎండుతున్న పొలాలు
- ఎస్సారెస్పీ కాలువల నిర్వహణ అస్తవ్యస్తం
- పూడిక తొలగింపులో నిర్లక్ష్యం


రేకుర్తి వద్ద డీ94 ప్రధాన కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారం

కరీంనగర్‌రూరల్: ఒకవైపు వర్షాలు మరోవైపు ఎస్సారెస్పీ నీటిపై ఆశతో పంటలు సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. వానాకాలం సీజన్‌లో సరైన వర్షాలు పడకపోవడంతో ఎస్సారెస్పీ నీటిపై ఆధారపడిన రైతులకు చివరకు నిరాశే మిగిలింది. ఎస్సారెస్పీ కాలువల్లో పేరుకపోయిన పూడికతో పాటు పిచ్చిమొక్కలు, గడ్డితో చివరి గ్రామాల ఆయకట్టు పంటలకు నీళ్లందక ఎండిపోయే పరిస్థితి నెలకొంది.

కాలువల్లో పేరుకుపోయిన పూడిక

కరీంనగర్‌రూరల్ డివిజన్ పరిధిలోని ఎస్సారెస్పీ కాలువల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. కొన్నేళ్ల నుంచి ప్రధాన కాలువల్లో పూడిక తొలగించకపోవడంతో ఆయకట్టు చివరికి నీరు పోవడం లేదు. ఉమ్మడి కరీంనగర్ మండల పరిధిలోని డీ88 నుంచి డీ94 ప్రధాన కాలువల ద్వారా మొత్తం 27వేల ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయి. గతనెల రోజుల నుంచి వర్షాలు కురువకపోవడంతో పలువురు రైతులు ఎస్సారెస్పీ నీటిపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. అయితే ప్రధాన కాలువల్లో పేరుకపోయిన పూడిక మట్టి, పిచ్చిమొక్కలు, గడ్డిని తొలగించకపోవడంతో ఆయకట్టు చివరి గ్రామాలైన గోపాల్‌పూర్, దుర్శేడ్, చేగుర్తి, మొగ్దుంపూర్, ఇరుకుల్ల, చెర్లభూత్కూర్, సాంబయ్యపల్లి, గొల్లపల్లి గ్రామాలకు నీళ్లందని పరిస్థితి నెలకొంది. రెండేళ్ల నుంచి కాలువల్లో పూడిక తొలగించకపోవడంతోపాటు డ్రాపులు, లైనింగ్ శిథిలావస్థకు చేరి కూలిపోయాయి. గతంలో 9మంది లస్కర్లు ఉండగా పనిభారం ఎక్కువైంది. ఇటీవల ప్రభుత్వం 14మంది వీఆర్‌ఏలను లస్కర్లుగా నియమించింది. అయితే లస్కర్లు వచ్చినప్పటికీ కాలువలోని పూడిక కారణంగా ఆయకట్టు చివరి ప్రాంతాలకు నీరు వచ్చే అవకాశంలేదు.


నల్లగుంటపల్లిలో ఎండిపోయిన వరిపంట

డీ94 ప్రధాన కాలువలోనే అసలు సమస్య

డీ94 ప్రధాన కాలువలోని పూడికతో రేకుర్తి, ఆరెపల్లి, సీతారాంపూర్, వల్లంపహాడ్, గోపాల్‌పూర్, గుంటూరుపల్లి, బొమ్మకల్, దుర్శేడ్, చేగుర్తి గ్రామాలకు నీరందడం లేదు. అయితే గతంలో ఉపాధిహామీ పథకంలో కూలీలతో కాలువలో పూడిక తీయించగా రేకుర్తి, ఆరెపల్లి, సీతారాంపూర్, వల్లంపహాడ్‌లు కార్పొరేషన్‌లో విలీనం కావడంతో ఉపాధిహామీ పథకం రద్దు చేశారు. దీంతో నాలుగేళ్ల నుంచి పూడిక నిండిపోయి కాలువ ఆనవాళ్లు కోల్పోయింది.

జేసీబీతో పూడిక తొలగింపు

డీ94 ప్రధాన కాలువ ఆయకట్టు చివరి గ్రామాలకు నీరందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాం. రెండురోజుల నుంచి జేసీబీతో ఆరెపల్లి, సీతారాంపూర్ వద్ద కాలువలో పేరుకపోయిన పూడికను తొలగిస్తున్నాం. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించి మిగితా ప్రధాన కాలువల్లోని పూడికను ఉపాధిహామీ కూలీలతో తొలగించేందుకు ఏర్పాట్లు చేస్తాం.

– సంతోష్, డీఈఈ, నీటిపారుదల శాఖ

బతుకమ్మ వేడుకలు


బాలసదనంలో..


ఆర్టీసీ టూ డిపోలో..

కరీంనగర్‌కల్చరల్: నగరంలోని క్రిస్టియన్‌కాలనీ గల బాలసదనంలో శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సద్దుల బతుకమ్మ సంబురాలను పిల్లలతో కలిసి జరుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ ధనలక్ష్మి, డీసీపీవో శాంత, డీసీ సీహెచ్‌ఎల్ సంపత్, బాలసదనం సూపరింటెండెంట్ సంతోషి, బాలల సంక్షేమ సమితి సభ్యులు రాధ, శేఖర్, అర్చన, విజయ్, శిశు గృహ మేనేజర్ తేజస్విని, చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ పుష్పలత, టీం సాయికిరణ్, మహేశ్ ప్రియాంక, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ టూ డిపోలో..

విద్యానగర్(కరీంనగర్): కరీంనగర్ ఆర్టీసీ టూ డిపోలో శనివారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. వన్ డిపో మేనేజర్ ఎల్.మల్లేశం, సూపర్‌వైజర్ నాగమణి, కమల, సుచరిత, లలిత, ఉమాదేవి, సునీత తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి బీ-టీంగా బీఆర్‌ఎస్

కరీంనగర్‌టౌన్: బీఆర్‌ఎస్ పార్టీ బీజేపీకి బీటీంగా పనిచేస్తోందని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ తాజొద్దీన్ అన్నారు. శనివారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎంఐఎం పార్టీ అయితే బీజేపీతో గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ అన్న చందంగా పనిచేస్తుందని అన్నారు. రాహుల్‌గాంధీని మరబొమ్మ అన్న ఎంఐఎం నేతలపై మండిపడ్డారు. ఎంఐఎం బీజేపీతో లోపాయికారి ఒప్పందం పెట్టుకొని ఎలా మాట్లాడుతుందని అన్నారు. బీఆర్‌ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో ఎక్కడ అభివృద్ధి జరిగిందో చూపించాలని తెలిపారు. ఓవైసీ తన సొంత లాభం కోసం బీఆర్‌ఎస్, బీజేపీ వారి ముందు మోకారిల్లి ముస్లింల మనోభావాలను దెబ్బతీస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మీ ఏడు సీట్లను కాపాడుకునే ప్రయత్నం చేసుకోవాలని హితవు పలికారు. విలేకరుల సమావేశంలో సయ్యద్ అఖిల్, నిహాల్ అహ్మద్, లాయిక్, షహేన్షా, అష్రఫ్ కరీం పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం తొలగించాలని నోటీసు

కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలం ఎలబోతారంలో శక్తి మురుగన్ కాటన్ జిన్నింగ్ మిల్లు ఎదుట అక్రమంగా నిర్మిస్తున్న వేబ్రిడ్జి ర్యాంపును వారం రోజుల్లోపు తొలగించాలని శనివారం పంచాయతీ కార్యదర్శి కవిత మిల్లు యజమానికి నోటీసు జారీ చేశారు. గ్రామపంచాయతీ అనుమతి లేకుండా ఆర్‌అండ్‌బీ రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణంతో రాకపోకలకు ఇబ్బంది అవుతోందని తెలిపారు. వారం రోజుల్లో నిర్మాణాన్ని తొలగించకుంటే 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని నోటీసులో పేర్కొన్నారు.

పోలీసు అమరుల సేవలు మరువలేనివి

మానకొండూర్: పోలీసు అమరుల సేవలు మరువలేనివని కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్ రావు అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా శనివారం మండలకేంద్రంలోని ఎస్సై స్వర్గీయ ఉండింటి సంజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. విధి నిర్వహణలో పోలీసులు ఎన్నో ఇబ్బందులు, ఆటుపోట్లు ఎదుర్కొవాల్సి ఉంటుందన్నారు. అనంతరం అమరుడైన సంజీవ్ కుటుంబ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో సీఐ రాజ్‌కుమార్, ఎస్సై శ్రీకాంత్, పోలీసు సిబ్బంది, సంజీవ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.